(సీరియల్ కథ)

# మీరే… చెప్పండి……!

★


రచన :

శ్రీ కె. బలరాంప్రసాద్




[గతసంచిక తరువాయి]

'నాకేంలేదంటూ' ఖండితంగా చెప్పింది సరోజ.

'లోపల మాత్రం ఏదో వుంది. ఏమీ లేకపోతే నీయీ ప్రశ్నలో అర్థం ఏమిటి?' మౌనంగా వుండి పోయింది సరోజ.

సరోజ మౌనంను ఒక సమయంగా తీసుకొని అన్నదిలా పద్మ.

''మౌనం'గా వుంటే_సగం అంగీకరించినట్లే' అన్నారు మన పెద్దలు. నువ్వు సగం అంగీకరించావు, నీ మౌనమే చెప్తోంది!'

'ఈ అంగీకారాలన్నీ వింటోంటే_తిక మకగా వుంది'

'రేపు రాత్రయ్యే సరికి_ఏవీ వుండవు. అన్నీ తెలిసి పోతాయి సరోజా! అప్పుడు కాకుంటే_నువ్వే_గొప్ప దానివౌతావు'

'ఏం గొప్ప?'



'ఎందుకు నా నోటితో చెప్పించాలని చూస్తావు?' కొంచంసేపు ఆగి_ఏదో జ్ఞాపకం వచ్చినట్లు మళ్ళీ అన్నది పద్మ.

'నువ్వేమి బెంగపడవలసిన పనేలేదు అంతా_నేను చూసుకొంటాను. తర్వాత_మన మాటలు ఎవరికీ చెప్పకుమీ! జాగ్రత్త!'

కొద్దిసేపటి తరువాత_ఎవరిదారి వారు పట్టారు. ఆమె ఏమన్నదీ_తానేం విన్నదీ అర్థంగాని పరిస్థితిలో యిరికింది, అమాయకపు సరోజ.

వింతగా ఆమెకళ్ళు రెపరెప లాడ్తుంటే_మనసు_ఎటో_రివ్వుమని ఎడల్తోన్నట్లు వుండి_గుండె దడదడ అధికమైంది.

◆ ◆ ◆

'ఈ పుస్తకం బావుందా సరోజా' అంటూ_పెట్టెలోనుదాని, తీసి చూపిస్తూ అంది పద్మ.

పుస్తకం అట్టపై ఒక 'స్త్రీ' నగ్నంగా వున్న

దృశ్యం-సరోజను కలవరపరచేని, సిగ్గుతో అసహ్యంగా రెండు కళ్ళూ మూసేసుకుంది.

'ఒక్కసారలా అయిపోయావేం?'

'ఛీ! ఆ బొమ్మను చూస్తుంటే...అసలు అలాంటి బొమ్మ ఎందుకుంది అక్కడ?'

'మనలాంటి వారి కోసం'

'నువ్వు ఆడదానివి కాదూ? సిగ్గు-బిడియం లేవూ?'

'అందుకే-మొన్న సినిమా హాల్లో, కృష్ణ ప్రక్క-న కూర్చొన్నావు'

'పద్మా!'

'అరవకు. సరదాగా అన్నాను. ఇలాంటి పుస్తకాలు చదివితే-మంచి యిది కల్గుతోంది' అంది పద్మ.

'చదువు రాదు నాకు. ఇంతకీ పుస్తకంలో ఏముంది?' అడిగింది మామూలుగా సరోజ.

'చూద్దువుగాని' అంటూ-ఒక్కొక్క పుటను ముందుకి తిరగవేస్తూ-చూపిస్తోంది.

'మరీ అసహ్యంగా వున్నాయి బొమ్మలు! బట్టలు లేకుండా, ఆడవాళ్ళూ-మగవాళ్ళూ కలిసి ఎలా వున్నారు?'

'అలా వుండటంలోనే వుందోయ్ 'హాయి'!'

'నిజంగానా పద్మా?'

ఆమాటకు నవ్వాగలేదు పద్మకు.

'నా మాట యిప్పుడైనా వింటావా?' అడిగింది.

'చెప్పు, అదేమిటో!'

'తర్వాత. ముందు బొమ్మల్ని పూర్తిగా చూడం'టూ ఆ సెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చూపించేసింది పద్మ.

అంతా చూసిన సరోజకు-ఏదో మైకం క్రమ్మినట్లయ్యింది. ఆమే స్థితిలో వుందో, ఆమెకే తెలియదు. రెప్పలు మత్తుగా గిడుతలు లేస్తున్నాయి. శరీరం నిండా స్వేద బిందువులు ఆవరించి-పలుచగా జాకెట్ అంచుల్ని తడిపేశాయ్.


'ఏమిటిది? ఎందుకిలా జరుగుతోంది?' అని ఎన్నిసార్లో తనను తాను ప్రశ్నించుకొంటోంది సరోజ.

ఆమె స్థితిని యింకా, తన చెప్పుచేతల్లోనికి తెచ్చుకోవాలి! ఈ అవకాశాన్ని వినియోగించుకొని సరోజను పిచ్చెక్కేలా మరీ యింకా సెక్సును గూర్చి టాపిక్‌ను కొనసాగిస్తోంది పద్మ.

• • •

పద్మ చూపించిన బొమ్మల పుస్తకాన్ని ఎంత మరిచి పోదామన్నా, లాభం లేక పోతోంది సరోజకు. ఆ బొమ్మల్లో వున్నట్లే మనుషులూ వుంటారా? 'హాయి' అంటే అదేనా? మున్నగు ప్రశ్నలు సందేహాలూ సరోజ మెదడు నిండా ముసురు కొన్నాయి.

ఆమె ఆలోచనలు ప్రతిక్షణం అటువేపే కేంద్రీకరించి వున్నాయి! ఆమె చెవుల్లో పద్మ మాటలే

వేదమణివారి అపూర్వ తయారింపులు!!

• ఆర్ట్‌సిల్కు జమఖానాలు,
• కాటన్ కార్పెట్లు,
• బెడ్ షీట్లు,

మేము పైరకములను అతి నవీన యంత్రసాధనములతో చిరకాలముగా తయారిస్తున్నాము. ఏజెంట్లకు మంచి కమిషన్ ఇవ్వబడును. ఏజెన్సీ వివరాలకు వ్రాయండి.

కేప్ కాట్, కార్పెట్లు, షేర్ కాంప్ కార్పెట్లు మా ప్రత్యేకత.

PHONE: 644

VEDAMANI TEXTILES P. B. No. 511 BHAVANI - 638 301.

మార్మోగుతున్నాయి.

ఒక సందేహం వచ్చింది సరోజకు. 'పద్మ కూడా ఆ బొమ్మల్లాగే?'

'మరలా_అడిగితే గానీ, తెలియద'నుకుంటూ_ వున్నకళంగా, పద్మ దగ్గరికొచ్చింది ఆమె.

మధ్యాహ్నం భోజనం ముగించి రేస్తోన్న పద్మ సరోజ రాకకు సంభ్రమాశ్చర్యాలు చెందలేదు.

'ఎలా అడగటం?' అనే ప్రశ్న సరోజలో నిలిచిపోయింది. సంకోచిస్తోనే వుంది.

'భోంచేశావా?' అడిగింది పద్మ.

'ఆఁ...!' అంటూ తలను వూపింది భావయుక్తంగా సరోజ.

'కూరేంటి?'

చెప్పింది సరోజ!

'పద్మా!' మెల్లిగా పిలిచింది ఆమె.

'ఏమిటి' అలా చూసింది పద్మ.

'ఆ పుస్తకం...!'

విషయం పద్మకు అర్థమైనా ఏం తెలియనట్లు_

'ఏ పుస్తకం?' అన్నది ప్రశ్నార్థకంగా.

'నువ్వు చూపించావే...అదీ!'

'నాకు సరిగా గుర్తురావటం లేదు. పుస్తకాలంటే ఎన్నో వుంటాయి ఏదని తెలుస్తోంది?'

ఇరకాటంలో పడిన మనిషిలా_ అయిపోతోంది సరోజ. ఆమె చేతనే పలికించాలని పద్మ అభిప్రాయం.

క్షణం గడిచిన తరువాత తనకున్న పరిజ్ఞానంలో_వివ వివరంగా చెప్పింది సరోజ.

'అమ్మదొంగా! ఆవేళ ఛీ! అంటూ అసహ్యించుకొన్నావు. ఈ వేళ అదే కావాలా?'

'మరి...!'

'మరీ లేదు_గిరీ లేదు'

'పద్మా! త్వరగా పుస్తకం యివ్వ'

'ఇచ్చేముందు... ఒక మాట...!'

'చెప్పు మరి'

'వింటావా?'

'వింటాను' విధిలేక ఆమోదించింది సరోజ.

మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స వారి
♦ మాస్టర్ ♦ ఫాంటెక్స
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

చీటికలో_తీసి యిచ్చిందామెకు పుస్తకాన్ని పద్మ అసలింతకీ అడగవలసిన విషయం ఏ విధంగా అడగాలో తెలియడం లేదు సరోజకు.

అడిగితే_పద్మ ఏమనుకుంటోందానన్న భయం_ అయినా గుండె ధైర్యంతో అడిగింది.

'పద్మా! నువ్వూ యిలాగే వుంటావా?'

పొట్ట చెక్కలయేట్లు నవ్వింది ప్రశ్నకు పద్మ.

'నవ్వుతావేం?' అన్నది సరోజ.

'నీ మాటలకేం చెయ్యమంటావు?'

'పద్మా! నిజం చెప్పు. తప్పుగా అడిగానా?'

'కాదు. నాలుగరోజులు పోతే_నువ్వూ_ఈ బొమ్మల్లాగే...!'

'ఛీ... ఛీ...!'

'మరి జీవితం అంటే, ఈ బొమ్మల్లా వుండటమే!'

'ఆడా_మగా_కలిసి...'

'వుంటేనే_అందం_ఆనందం_హాయి!'

'నువ్వూ...'

'నేనూ మాష్టరుగారూ రాత్రిళ్ళు యిలాగే వుంటాం' అంటూ ఓ బొమ్మను చూపించింది పద్మ.

ఒక స్త్రీ ఒక పురుషుడు తన్మయత్వంతో అర్ధనగ్నంగా ఒకరినొకరు పెనవేసుకొని మంచంపై పడున్న చిత్రం అది!

ఒళ్ళంతా గగుర్పొడిచిందొకసారి సరోజకు.

'జీవితం అంటే ఇదేనా? అసలు 'జీవితం' అనే పేరు ఎందుకు ఎలా వచ్చింది?'

సరోజలో అన్నీ ప్రశ్నలే! సమాధానాలు తెలియవు ఆమెకు!

◆ ◆ ◆

'జీవితంలో ప్రథమ దశ అంకురించేముందు అదంటే ఏమిటో తెలియనివారు. ఒక అవగాహనకూడా లేని వారు మనలో చాలా మంది వున్నారు. వారికి తెలిసిందల్లా, ఎదుటి వార్ని ప్రశ్నించటమే.

సమాధానాలు సరిగా ఎక్కడ దొరుకుతాయి? పద్మలాంటి వారి దగ్గరా? కాదు. అయితే-మరెక్కడ?

అనుభవాన్ని మించిన జవాబులే లేవు. మరయితే-

అనుభవమన్నది ఎక్కడ్నుంచి పుట్టుకొస్తోంది?

పరిస్థితులా? వాతావరణమా? సంచరించే ప్రదేశమా? చేసే పాపాపాలా? వీటినుంచే అంటాను. నిజమేనా? మీరే చెప్పండి.

ఇక్కడ 'అనుకరణ'ను గూర్చి చిన్న విషయం చెప్పదలిచాను, అదేమిటంటే-

చాలామంది, యువతీ యువకులలో ఎదుట వారిని అనుకరించాలని తాపత్రయ పడతారు. ఆలా చేస్తున్నారు కూడానూ.

అనుకరించేది మంచి భావాల్నా? చెడు భావాల్నా? అనేదే యిక్కడ ప్రశ్న.

మొదటిదాన్ని అనుకరించేట్లయితే-గొడవే వుండదు.

ఏది మంచి! ఏది చెడు? తెలియనివారు అమాయకంగా, మోసపోయేవారు రెండో దాన్నే అచరిస్తారు. కారణం వాతావరణ ప్రభావం! దానికి బలి పశువులై పోతారు. ఈ మాటల్లో వాస్తవం తొణికిసలాడి వుందో లేదో చెప్పవల్సిన వారు మీరే?

భగ్న ప్రేమికుణ్ని చూచి అనుకరించే వారు కొందరయితే, నైతికంగా పతనం చెందే కొందరు!

ముఖ్యంగా పెద్దలు పిల్లల పట్ల తగు జాగ్రత్త వహించి పద్మలాంటి మోసగాళ్ళకు, అవకాశ వాదులకూ తగిన గుణపాఠం చెప్పడం మంచిది!

కంచె చేను మేస్తోన్న వ్యవస్థల్లో? ఏముంటోంది?

స్వార్థం అవినీతి పేరుకు పోయివున్న పద్మలాంటి యువతులు కామాంధకత్వంతో పెచ్చురేగి పోతోన్న కృష్ణ లాంటి యువకులు సమాజానికి చీడ పురుగులు!

అటు 'స్త్రీ' జాతికీ-అటు 'పురుష' జాతికీ తలవంపులు! కళంకాలు!

వారలా వుండటం మూలాన అందరూ అంతే నన్న దురభిప్రాయం కూడా మనలో తల ఎత్తే ప్రమాదం వుంది. ఈ పాటికి మీరూ అలాగే వూహించవేరా? అది మాత్రం తప్పు!

ఈ ప్రపంచం ఒక యింద్రజాలం! రకరకాల చిత్ర విచిత్రములు సృష్టిలో యిమిడి వుంటాయ్!

దుర్వాసన ఒక పూవులో వుంటే దిక్వ్యాపితం చేసే సువాసనగల పూవు మరోటి వుంటోంది! ఏదీ లేక యింకోటి వుంటోంది.

§ § §

ఇదే! సృష్టిరహస్యం! ఒక వైచిత్ర్యం!! ఉన్నట్టుండి పద్మ ప్రారంభించింది!

'చూడు సరోజా! నువ్వు చాలా మంచిదానవు. రేపు మాష్టరు గారు పాలకొండ వెళ్తోన్నారు. ఆ రాత్రికి రారు! నాకు తోడుగా పడుకొంటానికి నువ్వు రావాలి!' తప్పదన్నట్లు అన్నది.

'అమ్మను అడగాల'ంది సంకోచంగా సరోజ.

'అడుగు! నేనూ ఆమెతో చెప్తా!'

'ఇంతకు ముందు మాష్టారు క్యాంపు వెళితే, నువ్వొక్కర్తివే వుండేదానివిగా!' సందేహంగా అన్నది, యిప్పుడు నేనెందుకు? అనే భావం స్ఫురించేలా.

'మనిద్దరం స్నేహితులం కదా! సరదాగా వుంటోందని అంతే!'

'నేనుంటే నీకలాగే వుంటోందా?'

'ముమ్మాటికీనూ!'

'అంత సరదాగా వుంటోంది?'

'నిజంగా'

'పద్మా! అంతగా నేను వుంటానా?'

'వుంటావు-వుంటావు-వుంటావు-'

(సశేషం)

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రం బాధ్యులు కాదు. —సంపాదకుడు.